34

# మనము సరితూగుతామా?

## (11:1, 2)

ఆరు, ఏడు బూరల మధ్యనున్న విరామ కాలాన్ని మనమిప్పుడు చదువుతున్నాం (10:1–11:13). తమ ఎదుటనున్న కలవరమగు కాలంలో సంఘం ఏమి చేయాలో వివరించడం విరామం యొక్క ప్రాథమిక ఉద్దేశమైయుంది. మన గత రెండు పాఠాలలో, ఆ వాక్యాధారం మీద స్వయం పరీక్ష చేసికోవాలని నొక్కి పలుకుదాం.

ఇది ప్రకటన 11వ అధ్యాయాన్ని పరిచయం చేస్తుంది,[1] "బైబిల్లోని అతి కష్టమైన పుస్తకంలో అతి కష్టమైన అధ్యాయం" అని దీన్ని కొందరు నమ్ముతారు.[2] "వ్యాఖ్యానించ డానికి ఈ అధ్యాయం అసాధారణమైన కష్టంగా ఉంటుందని" Leon Morris రాశాడు.[3] "గ్రంథమంతటిలో బహుగా దిగ్భ్రమ కలిగించే భాగాల్లో యిది ఒకటి అని సాధారణంగా గుర్తించబడిందని" Bruce Metzger అంగీకరించాడు.[4] ఈ అధ్యాయం "ప్రకటన గ్రంథమంతటిలో అతి ప్రాముఖ్యమైనది బహు కష్టమైనదని" Martin Kiddle అన్నాడు.[5]

ఈ అధ్యాయం అస్పష్టమైన సింబాలిజం కలిగియున్నట్టు నేను అంగీకరిస్తాను, కాని ఈ అధ్యాయంలోని ప్రాథమిక సందేశం తేటగా ఉందంటాను. ఈ అధ్యాయాన్ని కష్టతరంగా చేసేది ఏమంటే, దిగ్భ్రమ కలిగించే వేరైన వ్యాఖ్యానాల పరంపర. "ప్రకటనలో ఏ యితర భాగం కూడ యింతటి తమాషాయైన వ్యాఖ్యానాలకు గురి కాలేదు."[6] "ఈ తమాషా వ్యాఖ్యానాలు" ప్రాథమికంగా ప్రకటనపై చేయబడిన వ్యాఖ్యాన కోవల ఫలితమై యుంది.[7] ప్రత్యేకించి తికమక అయ్యే ఉద్దేశం సింబాలిక్‌ను అక్షరార్థం చేయడమే. అనేక వ్యాఖ్యానాలతో, అక్షరార్థమైన యూదులు, అక్షరార్థమైన దేవాలయం, అక్షరార్థమైన పట్టణం, మరియు అక్షరార్థమైన కాల వ్యవధిని గూర్చి నీవు చదువుతావు.

ఇంత తికమక జరిగినా, ఆరోగ్యకరమైన, ప్రకటన గ్రంథాన్ని వివేకముగల పంథాను నీవు చేపట్టినట్టయితే, ఈ లేఖన భాగాన్ని చదవడంలో అనవసరమైన కష్టాన్ని అనుభవించనవసరం లేదు. ఈ అధ్యాయం నేటి సంఘానికి బలీయమైన పాఠాలు కలిగియుంది. వాగ్వాదము ఈ లేఖన భాగాన్ని మరుగు చేయకుండ చూడు.

### ప్రాముఖ్యమైన సందేశాలు

గత అధ్యాయంలో, ఆ చిన్న పుస్తకము తీసికొని దాన్ని తినమనడంలో యోహాను దృశ్యంలో పాల్గొనేవాని పాత్ర వహించడానికి త్రోయబడ్డాడు (10:8–11). "వేదిక మీద" ఉండగా అతనికి ఎక్కువైన అదేశం యివ్వబడింది. అతడిలా రాశాడు, "మరియు ఒకడు చేతి

కఱ్ఱవంటి కొలకఱ్ఱ నాకిచ్చి" (11:1ఎ), ఆది భాషలో "కఱ్ఱ" అనేది అక్షరార్థంగా "రెల్లు గొట్టము."[8] యొర్దాను లోయలో పేమువంటి రెల్లు గొట్టాలు పెదుగుతాయి. కొన్నిసార్లు ఈ మొక్కలు పది అంతకంటె ఎక్కువ ఎత్తుకు ఎదుగుతాయి. కొల కర్రగా అపొస్తలునికి ఈలాటిది ఒకటి యివ్వబడినట్టుంది.[9]

అప్పుడు, "ఎవరో ఒకరు" తనతో మాట్లాడారు (11:1బి) – చిన్న పుస్తకాన్ని తినుమని తనకు ఆజ్ఞాపించిన[10] "పరలోకమునుండి వచ్చిన స్వరమైయుండవచ్చు" (10:4). "ఆ వ్యక్తి" అతనికి యిలా ఆజ్ఞాపించాడు:

> నీవు లేచి దేవుని ఆలయమును బలిపీఠమును కొలతవేసి, ఆలయములో పూజించువారిని లెక్కపెట్టుము. ఆలయమునకు వెలుపట ఆవరణమును కొలతవేయక విడిచిపెట్టుము; అది అన్యులకియ్యబడెను, వారు నలువది రెండు నెలలు పరిశుద్ధపట్టణమును కాలితో త్రొక్కుదురు (11:1సి, 2). (పేజీ 105 చూడు.)

దీన్ని మనం చదువుచుండగా, వెంటనే ప్రశ్నలు విస్తరించి వస్తాయి: బలిపీఠము, దేవాలయము, ఆరాధించువారు అనేవి ఎవరిని సూచిస్తున్నాయి? వాటిని "కొలుచుటలో" ఉన్న ప్రాధాన్యత ఏమి? "దేవాలయానికి వెలుపటనున్న ఆవరణమేమి"? కొలవబడని ఆవరణము యొక్క విశేషమేమి? "అది అన్యజనులకు యియ్యబడెనంటే" భావమేమి? "పరిశుద్ధ పట్టణమేది"? ఏ అర్థంతో అన్యజనులు పరిశుద్ధ పట్టణాన్ని కాళ్లతో త్రొక్కుతారు? "నలభై రెండు నెలల అర్థమేమి"? ఈ ప్రశ్నలలో ప్రతి ఒక్కటికి జవాబు యివ్వబడుతుంది. అయితే వివరాలను బట్టి ప్రాథమిక సందేశంనుండి మనం త్రిప్పబడకూడదు.

"కొలువుము" అనే మాటలో సందేశం సంక్షిప్తం చేయబడింది. ఈ లేఖన భాగంలోని పాయింటును గ్రహించి అభినందించడానికి గాను, కొలుచుట (కొలువక విడిచిపెట్టుట) అనేవాటి సింబాలిజంను ఎరుగవలసియుంటుంది. మనం దీన్ని గ్రహిస్తే, యితర విషయాలను మనం క్లుప్తంగా ఆలోచన చేద్దాం.

**దేవాలయపు సింబాలిజం: దేవుని ప్రజలు**

దేవాలయాన్ని కొలత వేయడం అనే భావనను గ్రహించడానికి, మొదట మనం దేవాలయాన్ని అర్థం చేసుకోవాలి: సింబాలిజం దాని నిజ రూపాన్ని కూడ.

11వ అధ్యాయంలో ఉన్న అలంకారం క్రీ.శ. 70లో రోమీయులచే నాశనం చేయబడిన హేరోదు దేవాలయపు ఏర్పాటు మీద ఆధారపడియుండవచ్చు.[11] యోహానుకు తెలిసిన దేవాలయం హేరోదు కట్టించినదే. తాను జీవించిన కాలంలో గాని, తన పాఠకులు జీవించిన కాలంలో గాని ఉండిన భౌతికమైన దేవాలయం అదే.[12]

1వ వచనంలో "దేవాలయము" అని తర్జుమా చేయబడిన గ్రీకు పదం *naos* – దేవాలయంలో పవిత్రమైన భాగాన్ని సూచిస్తుంది[13] – దేవాలయపు కాంప్లెక్స్ దాని భవనాలు, ఆవరణాలు, మండపాలతో[14] కూడిన సాధారణమైన దేవాలయానికి భిన్నంగా యిది సూచిస్తుంది. "దేవాలయము" అనేదానికి NASB మార్జిన్‌లో: "Or, sanctuary" అని ఉంది.

1వ వచనంలో బలిపీఠము దేవాలయంలో ఆరాధికులు కూడ ప్రస్తావించబడ్డారు. దర్శనానికి సంబంధించినంతమట్టుకు, "బలిపీఠము" దహనబలిపీఠము కావచ్చు. అది *naos*కు నేరుగా ఉంటుంది. లేదా *naos* లోపల (పరిశుద్ధ స్థలములో)[15] సువర్ణ ధూపవేదిక కావచ్చు. "ఆరాధకులు" బలులు అర్పించే ధూపవేదికపై ధూపం వేసే యాజకులు కావచ్చు. లేదా దినానికి పలు మారులు ప్రార్థనల కొరకు కూడి వచ్చే యూదులు కావచ్చు.[16]

2వ వచనం, "దేవాలయమునకు వెలుపల ఆవరణమును" సూచిస్తుంది – అంటే, పవిత్ర స్థలానికి వెలుపల భాగం – ఆ ఆవరణము "(అన్య) జనములకు యివ్వబడినట్టు" చెప్పబడింది. "జనములు" అని తర్జుమా చేయబడిన పదం సాధారణంగా "అన్యజనులను" సూచించేదే.[17] ఈ ఆవరణము యొక్క చిత్రం "దేవాలయమునకు వెలుపల" అనేది హేరోదు దేవాలయంలోని అన్యజనుల ఆవరణంలా గోచరిస్తుంది. హేరోదు దేవాలయము లోని అన్యజనుల ఆవరణంలో మాత్రమే యూదేతరులు ప్రవేశింపవచ్చు.[18] అది దాటి ముందుకు వస్తే పర్యవసానాన్ని అనుభవించవలసి వస్తుందని ఈ ఆవరణానికిని, మిగిలిన దేవాలయపు కాంప్లెక్స్‌కును మధ్య హెచ్చరికలు వ్రాయబడి ఉంటాయి.

ఈ పూర్వగాథ పటాన్ని ముగించడానికి గాను, హేరోదు దేవాలయం యెరూషలేము పట్టణపు ఈశాన్య దిశలో ఉంటుందని మనం ఎరగాలి. ప్రకటన 11:2లో "పరిశుద్ధ పట్టణము" అనేది యెరూషలేమును సూచించడానికి వినియోగింపబడిందని అనుకొందాం. క్రొత్త నిబంధనలో రెండుసార్లు యెరూషలేము "పరిశుద్ధ పట్టణమని" సూచింపబడింది (మత్తయి 4:5; 27:53) – అది యేసును ఆయన అపొస్తలులు ఉన్న కాలంలో "పరిశుద్ధమైనదని" కాదు గాని, గత కాలంలో దేవుడు దానిని "ప్రత్యేకించాడు" – యూదులతో ఆయనకున్న డీలింగ్స్‌లో భాగంగా.[19]

పూర్వగాథ యిచ్చిన తరువాత, భౌతికమైన పట్టణంలో భౌతికమైన దేవాలయాన్ని గూర్చిన అక్కర ప్రకటనకు లేదని నన్ను త్వరపడి చెప్పనిమ్ము. G. B. Caird ఏమన్నాడంటే "సింబల్స్‌లో వ్యక్తపరచిన ఈ గ్రంథంలో దేవాలయము మరియు పరిశుద్ధ పట్టణములనేవి భౌతికమైన దేవాలయము మరియు భూ సంబంధమైన యెరూషలేము అనే అర్థమై యుండడం ఎక్కువ కష్టమేమీ కాదు."[20]

11:1, 2లోని దేవాలయం అక్షరార్థమైన యెరూషలేము దేవాలయమైయుండదని మనం నమ్మిక కలిగియుండవచ్చు. J. W. Roberts యిలా రాశాడు, "కొలతవేయుమని యోహానుకు చెప్పబడిన దేవాలయం యెరూషలేములో లేదు కాని అతడు పత్మాసులో ఉన్నప్పుడు దర్శనంలో ఉన్నది."[21] పైగా, మన లేఖన భాగంలోని దేవాలయం దేవునిచే కాపాడబడింది. "అయితే తక్కిన పట్టణాన్ని ఎలాగో అలాగే టైటస్ యొక్క సైనికులు (భౌతికమైన) దేవాలయాన్ని భద్రంగా ఉంచలేదని చరిత్ర దాఖలు చేసింది."[22]

వెయ్యేండ్ల పరిపాలనావాదులు తరచుగా వాదిస్తున్నట్టు – 1, 2 వచనాలలో ఉన్న దేవాలయం భవిష్యత్తులో యెరూషలేమునందు కట్టబడుతుందనే దేవాలయం కూడ కాదు. ధర్మశాస్త్రములో "బలహీనమైనవియు నిష్ప్రయోజనమైనవి ..." తిరిగి పునరుద్ధరింప బడతాయనే ఆలోచన వింతైన భావనయు, విసుగు పుట్టించునట్టిదియునైయుంది

(గలతీయులకు 4:9). ఎప్పుడో వెయ్యి సంవత్సరాల తరువాత భవిష్యత్తులో దేవాలయం తిరిగి కట్టింపబడుతుందనే విషయం మొదటి శతాబ్దంలో బాధింపబడుతున్న క్రైస్తవులకు ఎలా ఆదరణ కలిగించగలదు?

ప్రకటన వ్రాయబడే సమయానికి యెరూషలేములోని దేవాలయం గతించిపోయింది. గనుక 11వ అధ్యాయంలో తొలి భాగంలోని దేవాలయం ఆత్మ సంబంధమైన వాస్తవానికి సింబాలిక్ అయ్యుంటుంది. ఆత్మ సంబంధమైన ఆ వాస్తవం ఏమి? Alfred Plummer యిలా వ్రాశాడు, "క్రీస్తు సంఘం యొక్క నమ్మకమైన భాగాన్ని యిక్కడ అలంకార రూపంలో దేవాలయమన్నదాన్ని గ్రహించకపోతే సందేహం వచ్చే అవకాశం ఉంది"[23] "ఈ ఉత్తరం వ్రాసే సమయానికి, ఒకే ఒక దేవుని ఆలయముంది! దేవుని సంఘం" అని McGuiggan అన్నాడు.[24]

సంఘము దేవుని ఆలయమనే భావన క్రొత్త నిబంధన అంతటిలో కన్పిస్తుంది. కొరింథులోని క్రైస్తవులను పౌలు యిలా అడిగాడు, "మీరు దేవుని ఆలయమై యున్నారని … మీరెరుగరా?" (1 కొరింథీయులకు 3:16). తరువాత అతడిలా అన్నాడు, "మనము జీవముగల దేవుని ఆలయమై యున్నాము …" (2 కొరింథీయులకు 6:16బి).[25] రక్షింపబడిన జనుల కూటమి "ప్రభువునందు పరిశుద్ధమైన దేవాలయమగుటకు వృద్ధిపొందుచున్నది" అని ఎఫెసీ సంఘ పత్రికలో అతడు తరువాత తెలియజేశాడు (ఎఫెసీయులకు 2:21బి). పౌలుతో పేతురు ఏకీభవించాడు: "మీరును సజీవమైన రాళ్లవలె నుండి ఆత్మ సంబంధమైన మందిరముగా కట్టబడుచున్నారు" (1 పేతురు 2:5ఎ).

Kiddle ఈ విధంగా గుర్తించాడు, "యెరూషలేము దేవాలయము కాదు, గాని నమ్మకమైన క్రైస్తవులతో కూడిన సజీవమైన దేవాలయం – దేవుని చింతకు రూపమైన వస్తువిది."[26] "దేవుని ఈ పరిశుద్ధ ఆలయం నిజమైన సంఘానికి సింబలైయుంది" అని William Hendriksen అన్నాడు.[27] G. R. Beasley-Murray, "దేవాలయము క్రీస్తు సంఘమునకు సింబల్‌గా ఉంది" అని అన్నారు.[28]

ఈ పాయింటును విడువక ముందు, 1:1, 2లో సూచింపబడిన దేవాలయం భూమిమీద ఉన్నదని నేను నొక్కి చెప్పాలి.[29] దేవుని సింహాసనం ఎక్కడ ఉందో ఆ "పరలోకమందు దేవాలయం ఉన్నట్టు" కూడ ప్రకటన మాట్లాడుతోంది.[30] దేవుని సంఘము భూమిమీద ఆలయమైయున్నదన్న భావన పరలోకములో దేవాలయమున్నదన్న భావనను వ్యతిరేకించదు, పైగా అది పూర్తి చేయునదైయుంది. దేవుని రాజ్యము రెండంతస్తుల బిల్డింగును పోలియుండి, క్రింది అతస్థులో సంఘం, పై అంతస్థులో పరలోకమున్నట్టు Batsell Barrett Baxter తరచుగా అంటుండేవాడు: ఒకే రాజ్యము రెండు ముఖ వైఖరిలు. 11:1, 2లో భూ సంబంధమైన దేవాలయ రూపంలోను (సంఘము); 11:19లో పరలోక సంబంధమైన రూప చిత్రంతోను వివరించబడింది.

**సింబాలిజంను పరీక్షించడం: దేవుని కాపుదల**

11:1, 2లోని దేవాలయం సంఘమని స్థాపించిన మీదట, కీలకమైన ప్రశ్నను ఆలోచించడానికి మనం సిద్ధంగా ఉన్నాం: దేవాలయాన్ని కొలవడంలో ఉన్న ప్రత్యేకత

– ప్రాముఖ్యత ఏమి?

దైవికమైన "కొల చూచుటను" గూర్చి పాత నిబంధనలో పలు లేఖన భాగాలు పలుకుతాయి; కాని ప్రకటన 11ను మనం చదువుతూ ఉండగా, యెహెజ్కేలు 40నుండి 43 ప్రత్యేకించి మనకు గుర్తొస్తుంది. క్రీ.పూ. 587లో పాతది నాశనం చేయబడిన తరువాత క్రొత్త దేవాలయాన్ని కొలువుమని దర్శనములో ప్రవక్త ఆదేశింపబడ్డాడు (యెహెజ్కేలు 40:3–5 చూడు). దేవాలయపు పునర్నిర్మాణాన్ని ఎదురు చూస్తూ[31] "పరలోక సంబంధమైన శిల్పకారుని సర్వే"[32] యొక్క కొలపరిమాణం యెహెజ్కేలు దర్శనంలో వచ్చింది. యెహెజ్కేలులో అది ఆదరించు భాగమైయుంది. దేవుడు వారిని మరచిపోలేదని, కడకు ఆయన ఇశ్రాయేలీయులను తమ దేశానికి పునరుద్ధరించుతారని ప్రవక్త అభయమిచ్చాడు. (ఎజ్రా, నెహెమ్యాల కాలంలో యూదులు చెరనుండి తిరిగి వచ్చినప్పుడు దైవికమైన వాగ్దానము నెరవేర్చబడింది.)

"యోహాను ఆ బొమ్మను అప్పు తెచ్చుకొని, సాధారణంగా జరిగినట్టే తన ఉద్దేశాలకు దాన్ని వర్తింపజేసికొన్నాడని" Caird చెప్పాడు.[33] యెహెజ్కేలులో కొలతవేసిన దర్శనము పునరుద్ధరణను ఎదురు చూసింది, యోహాను దర్శనంలో కొలత వేయడం కాపుదలను ఎదురు చూసింది.

కొలతవేయడం కాపుదలను ఎదురు చూస్తుందనే భావన ఈ సందర్భంలో కన్పిస్తుంది. ఉదాహరణకు, 2వ వచనం చూడు. అందులో యోహాను యిలా చెప్పబడ్డాడు, "ఆలయమునకు వెలుపటి ఆవరణమును కొలత వేయక విడిచిపెట్టుము; అది అన్యుల కియ్యబడెను, వారు నలువది రెండు నెలలు పరిశుద్ధపట్టణమును కాలితో త్రొక్కుదురు." "విడిచిపెట్టుము" అని తర్జుమా చేయబడిన గ్రీకు పదము "విసరివేయుము" అనే అక్షరార్థమైన భావమిచ్చును;[34] *విసర్జించుట* అనే భావాన్ని అది చిత్రించినట్టు తెలియ జేస్తుంది. కొలతవేయబడనిది దేవునిచే విసర్జింపబడింది. అప్పుడు, కొలతవేయ బడడమంటే, దేవునిచే *అంగీకరింపబడుటయై* ఉంది.

కొలతవేయబడనిది "జనములకు యివ్వబడింది." "పరిశుద్ధ పట్టణాన్ని వారు కాళ్లతో త్రొక్కెదరు" (అంటే, అది ఆవరణం అని గుప్తం చేస్తుంది). "పాదముల క్రింద త్రొక్క బడడమంటే" – అధికారం చెలాయించడం, పాడు చేయడం, నాశనం చేయడమని అర్థం. రోమీయులచే యెరూషలేము నాశనం చేయబడుతుందని యేసు చిత్రించినప్పుడు, "అన్యజనుల కాలములు సంపూర్ణమగువరకు యెరూషలేము అన్యజనులచేత త్రొక్కబడును" అని అన్నారు (లూకా 21:24బి).[35] జోసీఫసుచేతను యింక యితరులచేతను యెరూషలేము నాశనమునకు సంబంధించిన వర్ణించబడినదానిని చదువు. "కాళ్ల క్రింద త్రొక్కబడుట" అనే మాటలలో ఉన్న భయంకరత్వం నీకు అర్థమౌతుంది. కొలతవేయబడ కుండడమంటే గాయపరచబడదగిన, "రక్షణలేనిదైయుంటుంది." దీనికి భిన్నంగా, కొలతవేయబడడమంటే *భద్రపరచబడిన, క్షేమముగానున్న* అని భావం.

*కొలతవేయబడడానికిని, భద్రపరచబడడానికిని* మధ్య సంబంధాన్ని మనం ఎలా ఉదహరించవచ్చు? నా మొదటి ఆలోచన ఏమంటే – బుల్లెట్ ప్రూఫ్ చొక్కాయి కొరకు పోలీసులు కొలతవేయబడతారు, ప్రొటెక్టివ్ పాడ్స్ కొరకు ఫుట్‌బాల్ ప్లేయర్స్

కొలతవేయబడతారు, స్పేస్ సూట్ కొరకు ఎ(స్ట్రోనమర్స్ కొలవబడతారు. నా ఓక్లహోమా పిత్రార్జితంనుండి ఒక విషయం గుర్తుకొస్తుంది: ఓక్లహోమా భూభాగము తెరువబడినప్పుడు, మనుష్యులు తమ హక్కును క్లెయిమ్ చేసికొనడానికి మూగారు. వారు భూభాగాన్ని కొలిచారు, ఆక్రమించుకున్నారు – చేతిలో రైఫిల్స్ పట్టుకున్నారు – "ఇది నాది, గనుక తొలిగిపొండి!" అని ఒకనికొకడు ప్రకటించుకున్నారు. ఈ విధంగా, దేవాలయం యొక్క దైవికమైన సర్వే ప్రకటింపబడడంలో దేవుడు యింతకు తెలిపిందేమంటే, "ఈ ఆరాధకులు నా వారు – మీరు వారికి హాని చేయవద్దు!"

ప్రకటన 11:1, 2 యొక్క ప్రాథమిక సందేశం ఏదని నా నమ్మకమంటే, ఎదుటనున్న కష్టకాల సమయంలో, ప్రభువు తన ప్రజలను కాపాడతారు. ఆరు ఏడు బూరల మధ్య విరామంలోని సందేశమిదే యోహాను 144,000 మందిని ముద్రించుటను చూచాడు.[36] "దేవుని చిత్తమును గూర్చి సంపూర్ణాత్మ నిశ్చయత" గలిగియుండడానికి ఈ సందేశం మనకు మరల మరల అవసరం (కొలొస్సయులకు 4:12).

**కాలపు సింబాలిజం: దేవుని వాగ్దానం**

కాపుదల యొక్క చర్చనీయాంశాన్ని మనము చర్చిస్తుండగా, మన లేఖన భాగంలో ప్రస్తావింపబడిన నలభై రెండు నెలలను మనం డీల్ చేయవలసి ఉంటుంది. నలభై రెండు నెలల సింబాలిజం బాధింపబడే కాలంలో భద్రతయనే భావనతో సంబంధం కలిగియుంది. నలభై రెండు నెలలవరకు పట్టణమును ఆవరణమును భద్రపరచబడదు. అంటే, ఆ కాలంలో దేవాలయం కాపాడబడుతుందని గుప్తం చేయబడింది.

నలువది రెండు నెలలు అక్షరార్థమైన కాలాన్ని సూచించడానికి ఉద్దేశింపబడలేదని ప్రకటనలోని సంఖ్యల గురుతులను (సింబాలిజాన్ని) యిప్పటికే తగినంతగా మనం చదివియున్నాం. అయితే ఆ గురుతు యొక్క ప్రాముఖ్యతను మనం యింకను తీర్మానం చేయవలసి యుంది. గ్రంథంలో అది ఆయా రూపాల్లో కన్పిస్తుంది.

ముందటి పాఠంలో, "ఏడు" సంపూర్ణతగా నిలిచియున్నందున, "3½" అసంపూర్ణతను సూచిస్తుంది.[37] పైగా, ప్రకటనలో "3½" సాధారణంగా శోధన, శ్రమ, పరీక్షింపబడుటతో – ముందు మంచి రాజులున్నట్టు అది సూచనగా ఉంది. చివరిగా, "3½" అనేది గ్రంథంలో పలు రూపాల్లో వ్యక్తపరచబడింది. మొదటిది 11:2లోని "నలభై రెండు నెలలు" అనే ప్రయోగం. నలభై రెండు నెలలు అంటే 3½ సంవత్సరాలు.[38] "నలభై రెండు నెలలు" అనేది 13:5లో కూడ కన్పిస్తుంది. అక్కడ "నలువది రెండు నెలలు తన కార్యము జరుపనధికారము" ఆ మృగమునకియ్యబడెను.[39]

"వెయ్యిన్ని రెండువందల అరవై దినములు" అనేది దాన్ని వ్యక్తపరచే మరొక విధానమైయుంది. ప్రతి నెల 30 దినాలని లెక్కించుతూ ఉంటే,[40] అదే నలువది నెలలు, లేక 3½ సంవత్సరాలై యుంటుంది. తరువాత 11వ అధ్యాయంలో, ఇద్దరు సాక్షులు, "వెయ్యిన్ని రెండువందల అరువది దినములు ప్రవచింతురు" (11:3) అని మనం గమనిస్తాం. తరువాత అధ్యాయాలలోని స్త్రీ "వెయ్యిన్ని రెండువందల అరువది దినములు" పోషింపబడుతుంది (12:6).

"ఒక కాలము, కాలములు, అర్ధ కాలము" అనే ఒక వింతైన విధానంలో కూడ విషయం వ్యక్తపరచబడింది.[41] 12వ అధ్యాయాన్ని కొంత ముందుగా తిలకించు; 6వ వచనంలో ఆ స్త్రీ "వెయ్యిన్ని రెండువందల అరువది దినములు" పోషింపబడడమనే ఏర్పాట్లు జరిగాయి. అదే అధ్యాయంలో 14వ వచనం, "ఆమె ఒక కాలము కాలములు అర్ధ కాలము పోషింపబడును" అని చెప్పబడింది. "కాలము కాలములు అర్ధ కాలము" అనేది మరొక రకంగా "వెయ్యిన్ని రెండు వందల అరువది దినములు" – లేక "$3^1/_2$ సంవత్సరములు" (నలువది రెండు నెలలు).

ప్రకటనలో "$3^1/_2$" అనేది సాధారణంగా శోధన, కష్టము, పరీక్షతో సంబంధం కలిగియున్నదని యింతకు ముందు అన్నాను. మనం ఆలోచించిన ప్రతి ఉదాహరణ దేవుని ప్రజలకు కలిగిన శోధన, కష్టము, పరీక్షతో కూడినదే: "పరిశుద్ధ పట్టణము" కాళ్ల క్రింద త్రొక్కబడింది (11:2), ఇద్దరు సాక్షులు లోకపు వ్యతిరేకతను ఎదుర్కొనవలసి ఉంది (11:3, 5), ఆగ్రహము తెచ్చుకొనిన ఘట సర్పపు భారినుండి ఆ స్త్రీ కాపాడబడింది (12:13, 14), మృగానికి తన కార్యము జరిగించే అధికారము యివ్వబడింది (13:5). ఏదియెలాగున్నా, ఆ సంఖ్యకు అనుకూలమైన పక్షం కూడ ఉంది. "$3^1/_2$ను" మనం అసంపూర్ణమైనదిగా చూడవలసియుంది: అది పరిమితియయ్యింది; అది నిరంతరం కొనసాగదు. ఈ హేతువుచేత, ఈ ప్రయోగము "రేపటి నిరీక్షణను" గుప్తం చేస్తుంది. 11నుండి 13వరకు గల అధ్యాయాల్లో మనం శ్రమలను చదువుతున్నప్పుడు, దేవుడు వాటి విస్తరణను పరిమితి చేసినట్టు మనం తరచుగా చూస్తాం.

"నలువది రెండు నెలలు" అనేదాని భావాన్ని Jim McGuiggan యిలా సంగ్రహం చేశాడు: "*ఆయా పరిస్థితులను గూర్చి మాట్లాడనుపయోగించిన కాలము!* … అందులో పరిశుద్ధులు హింసకు గురి చేయబడ్డారు కాని భద్రపరచబడ్డారు; అందులో వారు బాధకు గురి చేయబడ్డారు కాని పోషింపబడ్డారు; అందులో వారు ఆపదకు గురి చేయబడినా జయశీలురై యున్నారు!"[42] ఇది తిరిగి మనలను 11:1, 2 యొక్క ప్రాథమిక సందేశానికి తోడుకొని వస్తుంది: దేవుడు తన ప్రజలతో ఉండి వారిని కాపాడుతున్నాడు!

**సింబాలిజంను పరీక్షించుట: దేవుని ఉద్దేశం**

కొలత వేయడమనే భావనతో చేర్చబడిన ఫలితార్థం: కాపాడబడడానికి ముందుగా సంఘం కొలత వేయబడాలి. అంటే, దేవుడు సంఘాన్ని దీవించక ముందు, అది "సరి తూగాలి."[43]

జనులు "సరితూగారో" లేదో చూడడానికి తనిఖీ చేసే భావన తరచుగా బైబిల్లో కన్పిస్తుంది. "త్రాసులో తూచగా బెల్షస్సరు తక్కువగా కనబడ్డాడు" (దానియేలు 5:27). తన ప్రజలను పరీక్షించడానికి ఆమోసు దినాల్లో ఆయన మట్టపు గుండును ఉపయోగించాడు (ఆమోసు 7:7, 8). ముందున్న ప్రకటన పేజీలలో, తన సంఘముల మధ్య యేసు సంచరించుచు, వారిని తనిఖీ చేస్తున్నట్టు మనం చూచాం (ప్రకటన 2:2, 19; 3:1, 8, 15); ఆయన అంగీకారం పొందినవారు మాత్రమే దీవించబడగలరు. ఇప్పుడు, 11వ అధ్యాయంలో, దేవుని ప్రజల మీద కొలకర్ర వినియోగించబడింది. *నిజంగా తనవారైనవారు*

మాత్రమే కాపాడబడతారు.

తరువాత ఈ పాఠంలో, ఆత్మ సంబంధంగా "సరి తూగడం" అవసరతను గూర్చి నేను యింకా ఎక్కువగా చెప్పుతాను. ప్రస్తుతానికి, 11:1, 2లోని రెండు రకాలైన సందేశాన్ని నేను నొక్కి చెప్పగోరతాను: (1) దేవుడు తన ప్రజలను కాపాడతాడు; (2) వారు కాపాడబడక ముందు, వారు కొలతవేయబడాలి. ఈ పాయింటు వద్ద మన చర్చను అంతం చేయవచ్చు. ఈ గొప్ప సత్యాలతో పోల్చినప్పుడు, నీవు వివరాలను గ్రహించావా లేదా అనేది ప్రాముఖ్యం కాదు.

## ఫలితముగ నేర్పడని వివరాలు

పూర్తి చేయడానికి గాను, ఈ భాగంలోని స్పష్టంగా లేని విషయాలపై కొద్ది క్షణాలు మనం గడుపవలసియుంటుంది. లేఖనంలో మూడు వేరైన స్థలాలు ప్రస్తావించబడ్డాయి: (1) దేవాలయం, (2) ఆవరణం, మరియు (3) పట్టణం. దేవాలయమే సంఘమైనట్టయితే, ఆవరణమనేది ఏమి? పట్టణమనేది ఏమి? ఆవరణం గాని పట్టణం గాని కొలత వేయబడలేదని మనస్సునందుంచుకో. అందుకే దేవుని ప్రత్యేకమైన కాపుదల (వాటికి) లేదు.

సంవత్సరాల తరబడి, పట్టణాన్ని గూర్చి నేను యిష్టపడిన తాత్పర్యం ఏమంటే – ఏడు ముద్రలలో ఎక్కువ భాగంను, ఏడు ముద్రలలో ప్రతిదానియందును దేవుని తీర్పులు పడిన లోకము, అవిశ్వాసులు అని. పట్టణము లోకమునకు సమమైనట్టు మనం అనుకున్నా, ఆవరణం ఏమైయుంటుందనే చిక్కు ముడి యింకా ఉంటుంది.[44] ఆవరణము పూర్తి సమర్పణ లేనివారితో, అంటే నమ్మకస్థులు కాని, సరితూగని సంఘ సభ్యులతో కూడిందని వ్యాఖ్యానించడానికి అనేకులు ఊహించారు. ఏడు సంఘాలలో ప్రభువు "లోపం కనుగొన్నవారికి" సమానంగా ఆవరణము ఉన్నట్టు ఈ వ్యాఖ్యానం సూచిస్తుంది:

> పెర్గములో బిలామునుసరించేలాటి జనులు లేదా తుయతైరాలో యెజెబెలు ననుసరించువారు, ఎఫెసులో ప్రేమలేని ప్రజలవంటివారు, సార్దీసులోని ఆచారాలు కలిగి విశ్వాస పాత్రం లేనివంటివారు, లవొదికయలోని స్వయం సంతృప్తి కలిగిన ... ప్రజలవంటివారు – వీరు నిజమైన క్రైస్తవులు కారు.[45]

నేటి సంఘానికి దీన్ని వర్తింపజేస్తే, ఆవరణము లోక సంబంధమైన సంఘ సభ్యులు; "లోకపు ఆలోచనలను ఆహ్వానించి, లోకంతో కలిసిపోయి హాయిగా ఉండేవారు; లోక స్నేహంతో మంచిగా కాలం గడిపేవారు; లోక సంబంధమైన ఆలోచనలతో పురికొల్పబడిన వారై రాజకీయ పదవుల కొరకు ఓటింగ్ చేసేవారు; లోకాన్ని ప్రేమించేవారు."[46] ఈ వ్యాఖ్యానం పట్ల నేను మొగ్గు చూపుతాను. ఒకడు దేవుని చెంతకు చేరకుంటే, దేవుడు వానియొద్దకు రాడు అనేది నిశ్చయముగా సత్యమై ఉంటుంది. (యాకోబు 4:8 చూడు.) (ఆవరణం దేన్ని సూచిస్తుందనడానికి) ఈ వ్యాఖ్యానంలోని బలహీనత ఏమంటే, అది కేవలం చదువుకొన్నవాడి ఊహ మాత్రమే.

ఇటీవల స్టడీస్‌లో, మరొక అవకాశాన్ని ఎదుర్కొన్నా: – దేవాలయము, ఆవరణము, పట్టణము – అనే మూడు స్థలాలు సంఘమేననే భావన. ఈ వ్యాఖ్యానం ప్రకారం, సంఘానికి సంబంధించి దేవుడు దేన్ని కాపాడతాడో అది దేవాలయంగాను, తన ప్రజలను దేనినుండి కాపాడడో దానిని ఆవరణముగాను పట్టణముగాను సూచించినట్టు చెప్పబడింది. దీన్ని మరొక విధంగా చెప్పాలంటే, దేవాలయమంటే దేవుడు కాపాడే *అంతరంగ* పురుషుడని, ఆవరణము పట్టణము అనేవి దేవుడు కాపాడని *బాహ్య* పురుషుని సూచిస్తుందని చెప్పబడింది.[47] ముందున్న వ్యాఖ్యానం అంత తేలికగా దీన్ని గ్రహించడం కష్టం,[48] కాని దానికి దీని శక్తి ఉంది:[49] భద్రత. శ్రమానుభవము అనే రెండింటిని నేను మిళితం చేస్తున్నా, క్రైస్తవ్యం యొక్క తియ్యని చేదు స్వభావము నొక్కి పలుకబడుతుంది.[50]

ఈ రెండు దృక్పథాలకు సంబంధించి, ఈ రెండును లేఖనములకు అనుగుణ్యా మైనవేయని వీటిలో ఏది పరిశుద్ధాత్మ మనస్సులో ఉందో గ్రహించడం అసాధ్యమని Homer Hailey అన్నాడు.[51] ఆవరణానికిని, పట్టణానికిని మధ్య వ్యత్యాసం ఏమీ చూపలేకపోవడం సాధ్యమే. ఈ వివరాలవలన కలిగే పర్యవసానాలేవీ ఉండవు. మరల, ఈ లేఖన భాగం యొక్క ప్రాథమిక సందేశాలను గ్రహించడానికి ఈ పాయింట్ల విషయమైన సంపూర్ణ గ్రహింపు అవసరం లేదని నేను నొక్కి చెప్తాను: (1) దేవుడు తన ప్రజలను కాపాడ వాగ్దానం చేశాడు; (2) వారు కాపాడబడక ముందు, వారు కొలతవేయబడవలసి ఉంటారు.

## ఆవశ్యకమైన వర్తింపులు

పాఠం ముగింపుకు వస్తుండగా, మనం సరితూగితేనే దేవుడు మనలను దీవించుననే వాస్తవంపైన నేను దృష్టి నిలుపగోరుతున్నాను.

### పరలోకపు కొల పరిమాణం

కొల పరిమాణం యొక్క ప్రమాణాన్ని అది కొలిచేదానిని అలోచించుదాం. కొలత యొక్క ప్రమాణము దేవుని వాక్యమని ఎక్కువ మంది అంగీకరిస్తారు. "నన్ను నిరాకరించి నా మాటలను అంగీకరింపనివానికి తీర్పు తీర్చువాడొకడు కలడు; నేను చెప్పిన మాటయే అంత్య దినమందు వానికి తీర్పు తీర్చును అని యేసు అన్నారు" (యోహాను 12:48). ఆయన మాటయే అంత్య దినమున తీర్పు తీర్చు ప్రమాణమైయున్నప్పుడు, తప్పక నేను అదే ప్రమాణమైయుండాలి. "ఆత్మ సంబంధమైన సంగతులు సరిచూడగలుగు సత్యవాక్యము మాత్రమే కొల కర్ర అయ్యుండాలని" Eldred Echols గుర్తించాడు.[52] అతడిలా అన్నాడు,

> దేవుడు వ్యక్తిగతంగా మనకు డైరక్షన్స్ యివ్వడం లేదు. సరిగదా, సజీవులైయున్న అపొస్తలుల ద్వారా మనపై పై విచారణ కూడ చేయించడం లేదు. కనుక భూమిపైన దేవుని ఆలయ నిర్మాణము కొరకు మన వద్దనున్న నమూనా (బ్లూ ప్రింట్) దైవ ప్రేరేపితమైన ఆయన వాక్యమే. "జీవమునకును భక్తికిని కావలసినవాటినన్నిటిని" (2 పేతురు 1:3), అది మనకు యిస్తుంది. అటు గుంపుకు యిటు వ్యక్తులకు తన

సంఘం ఏమి చేయాలని దేవుడు కోరుకున్నాడో మనం తెలిసికోగల కొల కర్ర బైబిలే.[53]

వాక్యము కొలతకు ప్రమాణమైయున్నప్పుడు, కొలత వేయవలసిందేమి? మూడు సంగతులను కొలత వేయుమని యోహాను సూచింపబడ్డాడు: "దేవుని ఆలయమును బలిపీఠమును కొలతవేసి, ఆలయములో పూజించువారిని లెక్కపెట్టుము" (11:1). వీటిని తిరిగి పరిశీలించుదాం:

(1) దేవాలయం మొత్తం.

దేవాలయము సంఘము అనే సంగతిని మనస్సులో ఉంచుకో. 2, 3 అధ్యాయాలలో ఏడు సంఘాలను యేసు కొలిచినప్పుడు, ఆయన వారిని వెలుపటను, లోపటను తనిఖీ చేశారు. వారు ఏమి ఉపదేశిస్తున్నారు, ఎలా జీవిస్తున్నారో ఆయన తనిఖీ చేశారు. ఏ స్థానిక సంఘము పరిపూర్ణమైనది కాదు, కాని దైవికమైన ప్రమాణానికి ఎంత దగ్గరకు రావాలో అంత తీవ్రంగా రా ప్రయత్నించాలి.

(2) దేవాలయం వద్ద ఆరాధన.

"బలిపీఠము" ఆలయంలోని ఆరాధనకు మాదిరిగా నిలిచియుంది – దేవునికి మనం చేసే ఆరాధనకు అది గురుతుగా (సింబాలిక్‌గా) ఉంది. "ఆత్మ సంబంధమైన బలులను అర్పించడానికి" ప్రతి క్రైస్తవుడును యాజకుడే (1 పేతురు 2:5). హెబ్రీ పత్రిక లేఖకుడు యిలా అన్నాడు, "కాబట్టి ఆయనద్వారా మనము దేవునికి ఎల్లప్పుడును స్తుతియాగము చేయుదము, అనగా ఆయన నామమును ఒప్పుకొనుచు, జిహ్వాఫలము అర్పించుదము" (హెబ్రీయులకు 13:15).

మనం దేవుని ఆరాధించునప్పుడు, "ప్రభువా, ప్రభువా" అని పిలిస్తే చాలదు; పరలోకమందున్న తండ్రి చిత్తాన్ని మనం చేయవలసి యుంటుంది (మత్తయి 7:21). "దేవుడు **ఆత్మ** గనుక ఆయనను ఆరాధించువారు ఆత్మతోను సత్యముతోను ఆరాధింప వలెను" అని ప్రభువైన యేసు చెప్పారు (యోహాను 4:24). ఎలా ఆరాధించాలి అనేది "ఆత్మతో" అనేదానిలో చేర్చబడింది (ఫిలిప్పీయులకు 3:3 చూడు); "సత్యము" అనేది మనం చేసేదానిలో చేర్చబడింది (యోహాను 17:17). మన హృదయాలు సరిగా ఉండాలి, క్రొత్త నిబంధనలో వేయబడిన నమూనా ప్రకారం మనం ఆరాధించాలి.

ఆరాధన ప్రాథమికమైనది; అది మనలను ఒకటిగా చేస్తుంది; క్రీస్తునందలి మన ఏకత్వానికి అది ముఖ వైఖరియై ఉంది. (1 కొరింథీయులకు 10:16, 17 చూడు.) దేవునిచే అధికారము పొందని ఆరాధన ప్రభువుతోను ఒకరు మరియొకరితోను ఉన్న సహవాసాన్ని బాధిస్తుంది.

*Voices Crying in the Wilderness* అనే సంఘ చరిత్ర నా పుస్తకంలో,[54] సంవత్సరాల గుండా "క్రైస్తవ" ఆరాధనలో జరుగుతూ వచ్చిన మార్పులను నేను చార్టుగా వేశాను: "the mass" అనేది, గాయక సమూహాలు, వాయిద్య సంగీత ప్రవేశం, పాత నిబంధనలోనుండి ధూపం వేయడాన్ని అప్పుతెచ్చుకొనడం వంటివి అనేక కల్పితాలు వృద్ధిచెందాయి. వీటితోపాటు యిటీవల జరిగిన మార్పులు అప్పుడప్పుడు ప్రభురాత్రి భోజనం చేయడం, ఆ రాత్రి భోజనాన్ని ఆచరించడంలో అధికారము పొందనివి

ప్రవేశపెట్టడం వంటివి చేర్చబడ్డాయి. ఆలాటి సంగతులు సంవత్సరాలుగా అనేకమైనవి వచ్చిననూ, వాటి ప్రభావము క్రీస్తులో ఉన్న సహవాసముపై గాని, ఆరాధనపై గాని లేదు. క్రైస్తవులు కలిసి ఆరాధించినంత కాలము, వారు తమ వ్యత్యాసాలను సర్దుకోగలరు; అయితే వారి అన్యోన్య ఆరాధన బాధింపబడినప్పుడు, దిఙ్మండలముపైన విభజన బ్రహ్మాండముగా కనబడును.

మనం ఎలా ఆరాధిస్తున్నామనేది ప్రాముఖ్యం. దేవుడు తన కొల కర్రను మన చర్యలకును హృదయాలకును పెట్టి చూస్తాడు.

(3) వ్యక్తిగతంగా ఆరాధకులు.

"అందులో ఆరాధించువారు" అనేది తప్పక వ్యక్తిగతమైన సంఘ సభ్యులను సూచిస్తుంది. చివరిగా, దేవుని కొలతలు ఎల్లప్పుడు వ్యక్తిగతమైనవై ఉంటాయి. కడపటి దినాన, వ్యక్తులుగానే కాని గుంపుగా మనం దేవుని ఎదుట నిలువము. "గనుక మనలో ప్రతివాడును తన్నుగురించి దేవునికి లెక్క యొప్పగింపవలెను" (రోమా 14:12).

## వ్యక్తిగతమైన పరీక్ష

మనలో ప్రతి ఒక్కరు చేసికోవలసిన వర్తింపుకు యిది నన్ను తోడుకొని వస్తుంది: తన వాక్య ప్రకారము దేవుడు మనలను పరీక్షిస్తున్నట్టయితే, మనలను మనం కూడ పరిశీలించుకోవలసి యున్నది కదా? ప్రభురాత్రి భోజనాన్ని ఆచరించేదాని సందర్భంగా పౌలు కొరింథీయులకు వ్రాసినప్పుడు, ప్రతి మనుష్యుడు "తన్నుతాను పరీక్షించుకొన వలెనని" తెలిపాడు (1 కొరింథీయులకు 11:28). కొరింథీయులకు రెండవ పత్రికలో, అపొస్తలుడు యిలా అన్నాడు: "మీరు విశ్వాసముగలవారై యున్నారో లేదో మిమ్మును మీరే శోధించుకొని చూచుకొనుడి; మిమ్మును మీరే పరీక్షించుకొనుడి." "మీరు భ్రష్టులు కానియెడల యేసుక్రీస్తు మీలో నున్నాడని మిమ్మును గూర్చి మీరే యెరుగరా" అని అన్నాడు (2 కొరింథీయులకు 13:5).

సంఘపు సిద్ధాంతాలను దేవుడు కొల చూచినట్టయితే, నా సొంత నమ్మికను ఉపదేశాన్ని నేను పరీక్షించుకోవలసి యుంటుంది. సంఘపు హృదయాన్ని దేవుడు కొల చూచినప్పుడు, నా ప్రేమ యొక్క విస్తిరణను నేను పరీక్షించుకోవలసి యుంటుంది. దేవుడు సంఘపు ఆరాధనను కొల చూచినప్పుడు, నేను నా బహిరంగమైన, రహస్యమైన ఆరాధనను పరీక్షించుకోవలసి ఉంటుంది. సంఘము యొక్క జీవిత విధానాన్ని దేవుడు కొల చూచినట్టయితే, నా సొంత నీతి ప్రవర్తన పరిచర్యలను పరీక్షించుకోవలసి యుంటుంది.

మనం యథార్థవంతులంగా ఉన్నట్టయితే, ఆలాటి పరీక్షలు మన లోటులను ఎల్లవేళల బయలుపరచుతాయి. ప్రభువుచే కాపాడబడడానికిని, ప్రేమింపబడడానికిని మనం పరిపూర్ణులముగా ఉండాలని నేను చెప్పబూనుకోలేదు. రక్షణ అనేది దేవుని కృపమీద ఆధారపడియుంటుంది, వ్యక్తిగతమైన నాణ్యతమీద కాదు (ఎఫెసీయులకు 2:8, 9). నేను చెప్పేదేమంటే – మనలను అర్థం చేసుకునేవాడు, మనలను మనం అర్థం చేసుకునే దానికన్నా ఎక్కువగా అర్థం చేసికొని మనము చేయునది ఏదో ఆయన ఎరుగును.

మనం దానికి సరితూగుతున్నామో లేదో, మన సామర్థ్యము మేరకు మనం వాక్యానికి లోబడుతున్నామో లేదో అలా ప్రయాస పడుతున్నామో లేదో ఆయనకు తెలుసు. మనతో మనం యథార్థముగా ఉంటే, మనం కూడ దీనిని ఎరుగ గలం. క్రమంగాను, వ్యక్తిగతంగాను మనలో ప్రతి ఒక్కరు శోధించి చూచుకోగలిగితే, మేలు పొందుతాం.

## ముగింపు

మనలో ఎక్కువమంది తమ్మును తాము గాక యితరులను పరీక్షిస్తూ ఉంటారు. ఈలాటి తత్వాన్ని గూర్చి యేసు కొండమీద ప్రసంగంలో తెలిపారు: "నీ కంటిలోనున్న దూలము నెంచక నీ సహోదరుని కంటిలోనున్న నలుసును చూచుట యేల?" (మత్తయి 7:3). పైగా, మనం స్వపరీక్షలో కాలం గడుపుతున్నప్పుడు కూడ, కొన్నిసార్లు మనలను మనమే మోసపర్చుకొంటాం. అమెరికా తాత్వికుడును, సైకాలజిస్ట్ అయిన William James యిలా రాశాడు, "ఎప్పుడు యిద్దరు కలుసుకున్నా, అక్కడ నిజంగా ఆరుగురు ప్రజలున్నారు. అక్కడ ప్రతి మనిషి తన్ను తాను చూచుకొన్నట్టు, ప్రతి మనిషి యితర వ్యక్తి చూచినట్టును, మరియు ప్రతి మనిషి తాను నిజంగా ఉన్నట్టు చూచుకుంటాడు."[55] ఈ పాఠం యొక్క సవాలు మూడు విధాలు. (1) మనలను మనమే గాని యితరులను పరీక్షింపకుందము. (2) మనం అలా చేస్తుండగా, మనం నిజంగా ఏమైయున్నామో, దేవుడు మనలను ఎలా చూస్తున్నాడో – దేవుని వాక్యపు అద్దములో మనలను మనమే తేరి చూడ ప్రయత్నించుదాం (యాకోబు 1:21–25). (3) మనం మార్చుకోవలసిన విధానాలేవో మనం కనుగొన్నప్పుడు, "కేవలం వినువారమైయుండక వాక్య ప్రకారము జీవించువారమైయుందము."[56]

---

## ఉపదేశకులకు, సువార్తికులకు నోట్సు

---

మనం కాపాడబడక ముందు, మనం "సరితూగాలి" అని ప్రకటన 11:1, 2 యొక్క రెండవ సందేశమైయుంది: "ప్రభువు తనవారిని కాపాడునని" మధ్య పెట్టె ఎడమ వైపు అంటుంది. ఈ చార్టులోని ప్రతి లేఖనం తనకు తాను వివరించుకుంటాయని నేను తలంచుతున్నాను – క్రింద కుడిచేతివైపు పెట్టెలు మినహాయింపు కావచ్చు ("మనవే అనేదాని" క్రింద). దేవుడు మనలను పరీక్షించునని ఆ లేఖన భాగాలు నొక్కి చెప్పుతున్నాయి – మనలను మనమే పరీక్షించుకోవాలనేది తప్పనిసరియౌతుంది.

---

సూచనలు

[1]ప్రత్యేకించి, 1, 2 వచనాలు మనం కవర్ చేస్తాం. జొలేతే "ప్రవక్తచే" – రోమీయులు యెరూషలేమును ముట్టడించిన కాలంలో ఈ వచనాలు అసలు వ్రాయబడ్డాయని లిబరల్ "పండితులంటారు." దీనికి రుజువు ఏమీ లేదు. "ఈ సిద్ధాంతం

జరుగకపోవచ్చు, పనికిమాలినది, అర్ధరహితమైనదని" G. B. Caird తీర్మానించాడు (*A Commentary on the Revelation of St. John the Divine* [London: Adam & Charles Black, 1966], 131). [2]Milo Hadwin, *The Overcomers: Sermons on Revelation* (Arlington, Tex.: Mission Printing, n.d.), 105. [3]Leon Morris, *Revelation,* rev. ed., The Tyndale New Testament Commentaries (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1987), 140. [4]Bruce M. Metzger, *Breaking the Code: Understanding the Book of Revelation* (Nashville: Abingdon Press, 1993), 68. [5]Martin Kiddle, *The Revelation of St. John,* The Moffatt New Testament Commentary Series (New York: Harper & Brothers, Publishers, 1940), 174. ప్రకటనలో యిది అతి ప్రాముఖ్యమైన అధ్యాయంగా భావింపబడింది ఎందుకంటే (1) యిద్దరు సాక్షుల కథ గ్రంథమంతటి సంగ్రహముగా పని చేస్తుంది. (2) 11:15 ఈ గ్రంథంలో కీలకమైన వచనంగా భావించబడింది. [6]H. L. Ellison, *1 Peter-Revelation,* Scripture Union Bible Study Books Series (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1969), 64. [7]"మంచిగా ప్రారంభిస్తే సగం జరిగించినట్టే" అనే పాఠంలో నానావిధాల ప్రకటన వ్యాఖ్యానాలను చూడు. [8]KJV చూడు "Lit. *reed*" అని NASB మార్జిన్‌లో ఉంది. స్నానికుడైన యోహానును గూర్చి ఆయన వర్ణించినట్టు యేసు అదే పదాన్ని ఉపయోగించారు (లూకా 7:24); కాని యేసు వర్ణించిన రెల్లు సులభముగా వంగునది, ప్రకటన 11:1లో ప్రస్తావించబడినది ("కర్రవలె") గట్టిగా ఉండేది. [9]ఈ కర్రను యెహెజ్కేలులోని కర్రతో పోల్చు, ఆరు మూరలు (దాదాపు 9 లేక 10 అడుగులు) పొడవు (యెహెజ్కేలు 40:5). [10]11:3లోని "ఒకడు" "నా సాక్షులకు" అనేది దేవుడు మాట్లాడినట్టు సూచించాను. "And the angel stood, saying" అని KJV అంది, కాని చేతి ప్రతుల రుజువు దీన్ని విడిచిపెడుతుంది. ప్రభువు యొక్క ప్రతినిధిగా యిది సాధ్యమే. బలిష్ఠుడైన దూత దేవుని సందేశాన్ని యోహానుకు యిచ్చాడు.

[11]డొమిషియన్ దినాల్లో ప్రకటన తేదీ వేయడం కరక్టే. [12]దేవాలయానికున్న పలు లక్షణాలు ప్రస్తావించబడ్డాయి. హేరోదు ఆలయ పటమును చూడు. 11:1, 2లోని రూప చిత్రం గుడారమునుండి తీయబడ్డాయి ఆవరణం దేశానికి/ అన్యులకు ఇవ్వబడిందనే ప్రతిపాదన హేరోదు ఆలయములో అన్యుల ఆవరణం ఉన్నట్టుంది. [13]*Naos* అనే పదం మత్తయి 23:35 మరియు 27:51ల్లో ఉపయోగింపబడ్డాయి. యాజకులు వెళ్లగల పరిశుద్ధ స్థలాన్ని అది సూచిస్తుంది. [14]దేవాలయపు కాంప్లెక్స్‌ను సూచించడానికి ఉపయోగింపబడే పదం *hieron*. ఈ పదం మత్తయి 4:5, యోహాను 2:14ల్లో ఉపయోగింపబడింది. [15]ప్రకటన గ్రంథంలో రెండు బలిపీఠాలకు సంబంధించిన వర్ణన మిళితమౌతుంది గనుక బలిపీఠము యొక్క సరియైన గుర్తింపు సాధ్యం కాని, ప్రాముఖ్యం కాని కాదు. (1) ధూపవేదిక తరచుగా ప్రకటనలో ప్రస్తావించబడింది (2) యూదుల ఆరాధనకు అది ఎక్కువ సంబంధం కలిగియుంది (ధూపము వేయబడే సమయాల్లో యూదులు ప్రార్థించడానికి దేవాలయానికి వస్తారు). [16]"దేవాలయాన్ని" *naos* అని సూచించినందున యాజకులు సూచింపబడి యుండవచ్చు. క్రైస్తవులందరు "యాజకులనే" సంగతి మరచిపోవద్దు (1 పేతురు 2:5, 9; ప్రకటన 1:6; 5:10). [17]KJV చూడు. గ్రీకు పదం *ethne,* యిందులోనుండి "ethnic groups" అనే ప్రయోగం పుట్టింది. NASB "Gentiles" అనే అనేక చోట్ల తర్జుమా చేసింది (ఉదాహరణకు, మత్తయి 4:15; అపొస్తలుల కార్యములు 11:1). "జనములు" అనేది సాధారణ పదం కావచ్చు, కాని మామూలుగా ప్రకటనలో, క్రీస్తుకు తిరుగుబాటు చేసినవారిని సూచిస్తుంది (11:18 చూడు), అదే యిక్కడ అర్థం. [18]రూకలు మార్చువానిని యేసు తరిమింది అన్యజనుల ఆవరణంలో (యోహాను 2:13–16). అది "మొదటి సువార్త ప్రసంగపు" చోటైయుండవచ్చు (లూకా 24:53; అపొస్తలుల కార్యములు 2:1), పేతురు దాఖలు చేయబడిన రెండవ ప్రసంగపు చోటు యిదే (అపొస్తలుల కార్యములు 3:3, 12). ఆది సంఘం కొన్నిసార్లు యిక్కడ కూడింది (అపొస్తలుల కార్యములు 5:12). [19]ఈ పట్టణమే 11:8లోని "మహా పట్టణమై" ఉండవచ్చు. ఈ పుస్తకంలో కన్పించే "చనిపోడానికి నీవు యిష్టపడుతున్నావా?" అనే పాఠంలోని "మహా పట్టణం" నోట్సు చూడు. [20]Caird, 131.

[21]J. W. Roberts, *The Revelation to John (The Apocalypse),* The Living Word Commentary Series (Austin, Tex.: Sweet Publishing Co., 1974), 11. [22]Ibid., 88. [23]Alfred Plummer, "The Revelation of St. John the Divine," in *The Pulpit Commentary,* vol. 22, Epistles of Peter, John & Jude, The Revelation, ed. H. D. M. Spence and Joseph S. Exell, (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1950), 288. [24]Jim McGuiggan, *The Book of Revelation*, Looking Into the Bible Series (Lubbock, Tex.: International Biblical Resources, 1976), 155. [25]1 కొరింథీయులకు 3, 2 కొరింథీయులకు 6లోని "దేవాలయము" (ఆలయమునకు) సంబంధించిన

భాగాలు సంఘమంతటికిని సంఘంలోని వ్యక్తులకును వర్తిస్తుంది. సభ్యులే శరీరంగా కూర్చబడినందున – వ్యక్తిగతమైన సభ్యులు ఆలయమనుకున్నా, సంఘమే ఆలయమనుకున్నా ఫరవాలేదు. రెండు భావాలు సరియైనవే (రచయిత అభిప్రాయం). [26]Kiddle, 180. [27]William Hendriksen, *More Than Conquerors* (Grand Rapids, Mich.: Baker Book House, 1954), 153. తన రచనలో 154–55 పేజీలలో ఈ తీర్మానానికి చేరుకొనడానికి Hendriksen ఆరు ఆర్గ్యూమెంట్స్ యిచ్చాడు. [28]G. R. Beasley-Murray, *The Book of Revelation,* The New Century Bible Commentary Series (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1974), 182. See Morris, 142; Eugene H. Peterson, *Reversed Thunder* (San Francisco: HarperCollins Publishers, 1988), 111; William Barclay, *The Revelation of John,* vol. 2, rev. ed., The Daily Study Bible Series (Philadelphia: Westminster Press, 1976), 68. [29]బలిష్ఠుడైన దూత చిన్న పుస్తకాన్ని యిచ్చిన దర్శనానికి 1, 2 వచనాలు కొనసాగించబడింది (10:8, 9). [30]11:19; 16:17బి లను చూడు. 14:17; 15:5లను కూడ చూడు.

[31]భౌతిక దేవాలయం యెరూషలేములో కట్టబడుతుందని "రుజువు" చేయడానికి వెయ్యేండ్ల పరిపాలనావాదులు యెహెజ్కేలు దర్శనాన్ని ఉపయోగిస్తారు. వారి వాదన యిలా ఉంటుంది: "హేరోదు దేవాలయం యెహెజ్కేలు దర్శనంలో ఉన్న దేవాలయం వంటిదే కాదు, గనుక ఆ ప్రవచనం యింకను నెరవేర్చబడవలసియుంది – అది ఏదో ఒక దినాన నెరవేరుతుంది." వివరించటానికి సమయం, స్థలం లేనందున ఈ కొద్ది విషయాలను ఆలోచించు: (1) యెహెజ్కేలులోని భాష అలంకారము, అది అక్షరార్థంగా తీసికోకూడదు. (2) జెరుబ్బాబెలు యొక్క దేవాలయము (హేరోదుచే తరువాత పెంచబడింది) ఆ ప్రవచనానికి పాక్షిక నెరవేర్పైయుంది. అయితే ఆ ప్రవచనం యొక్క అంతిమ నెరవేర్పు సంఘమందు (భూమిమీదనున్న ఆత్మ సంబంధమైన దేవాలయం) మరియు పరలోకమందు (పరలోక సంబంధమైన దేవాలయం) నెరవేర్చబడింది. (3) యెరూషలేములో దేవాలయము వంటి ఏ కట్టడం కట్టబడిన వెయ్యేండ్ల పరిపాలనావాదులు గంతులు వేస్తారు – యెహెజ్కేలు తెలియపరచిన వాస్తవాన్ని వారు నమ్మలేదని దీనిని బట్టి రుజువగుచున్నది. ఈ పొందిక లేమి వారి వాదనను నిరర్థకం చేస్తుంది – హేరోదు దేవాలయం యెహెజ్కేలు దర్శనాన్ని స్థిరపరచలేదనే వారి వాదనను నిరర్థకం చేస్తుంది. [32]Caird, 130. [33]Caird, 130. ప్రకటనను ఎవరు యిచ్చారో ఆ ప్రభువు తన స్వ కార్యాల కొరకు "దీన్ని తీసికొన్నారు." [34]NASB మార్జిన్ "Lit. *throw out*" అని ఉంది. [35]"అన్యజనులు" అని లూకా 21:24లోని పదంనుండే ప్రకటన 11:2లోని "జనములు" అనే పదం తర్జుమా చేయబడింది. ఆలాటి ప్రతిపాదనయే దానియేలు 8:13లో ఉంది. "ఆలయ స్థానము" కాళ్ల క్రింద "త్రొక్కబడుట" అనేది ప్రకటన 11:1, 2 – లూకా 21:24తోను దానియేలు 8:13 ఒకే అర్థమన్నట్టు కొందరు చెప్ప ప్రయత్నిస్తారు. కాని వాటి మధ్య ప్రాముఖ్యమైన వ్యత్యాసాలున్నాయి: దానియేలు 8 దేవాలయపు నాశనాన్ని గూర్చి చెప్పుతుంది; లూకా 21 దేవాలయం నాశనాన్ని గూర్చి చెప్పుతుంది; కాని ప్రకటన 11 దేవునిచే ఆలయము కాపాడబడుతున్నట్టు చెప్పబడింది. దానియేలు 8, లూకా 21 అనే రెండు భౌతికమైన ఆలయాన్ని గూర్చి చెప్పుతుండగా ప్రకటన 11 మాత్రం ఆత్మ సంబంధమైన ఆలయం (సంఘాన్ని) గూర్చి మాట్లాడుతుంది. [36]144,000 మంది ప్రకటన 2లో ముద్రింపబడిన నోట్సు చూడు. ముద్రింప బడుటను కొలుచుటతో పోల్చి చూడు: (1) ముద్రింపబడిన 144,000 ఆత్మ సంబంధమైన యూదులు (క్రైస్తవులు) అయ్యుండగా, కొలతవేయబడింది ఆత్మసంబంధమైన యూదుల ఆలయం (సంఘం). (2) 144,000 లెక్కించుటచే కొలతవేయబడ్డారు; దేవాలయము కొలకర్రతో కొలువబడింది. (3) రెండింటిలోను కాపుదల ప్రాథమిక ఉద్దేశమైయుంది. [37]ప్రకటన 1వ పుస్తకంలో కన్పించే "ఇక్కడ ఘటసర్పాలుంటాయి" అనే పాఠాన్ని చూడు. [38]$3^1/_2$ సంవత్సరాలకు గాను వ్యాఖ్యానకర్తలు పలు విధములైన కాలాలను సూచిస్తారు, అయితే అవి "నలువది రెండు నెలలు" అనే సింబాలిజంతో సంబంధమున్నా లేకపోయినా: ప్రవక్తయైన ఏలీయా $3^1/_2$ సంవత్సరాలు పోషింపబడ్డాడు (1 రాజులు 17:1–5; యాకోబు 5:17; లూకా 4:25). సిద్కియా యొక్క తిరుగుబాటుకు బబులోనీయుల స్పందన నలువది రెండు నెలల కాలం కవర్ చేయబడింది (యిర్మీయా 52). యాంటియోకస్ ఎపిఫినాస్‌కు వ్యతిరేకంగా మెక్కబీల తిరుగుబాటు – యాంటియోకస్‌చే దేవాలయం అపవిత్రపరచబడిన నాటనుండి జూడస్ మెక్కబీ క్రింద అది పునరుద్ధరింపబడేవరకు మూడు సంవత్సరాలు. రోమీయులు యెరూషలేమును ముట్టడి వేయడం నలభై రెండు నెలలు పట్టింది. వీటిని నీవు ప్రస్తావించవచ్చు లేకపోవచ్చు. అయితే ఈ నలభై రెండు నెలలను అక్షరార్థపు నెలలు అనుకున్నా, "క్రైస్తవ యుగమంతా అనుకున్నా" అలాటి వలలో పడకుండ జాగ్రత్తపడు. (నలువది రెండు నెలలు క్రైస్తవ యుగమని తలంచవద్దు – ఈ సింబాలిజం క్రైస్తవ యుగమంతటిలో ఉంటుంది.) [39]వెయ్యేండ్ల పరిపాలనావాదులు (1) $3^1/_2$ సంవత్సరాలను అక్షరార్థంగా చేస్తారు. (2) ప్రకటనలో రెండు $3^1/_2$ సంవత్సరాల కాలమున్నాయంటారు: ఒకటి మృగం

రాకముందు, రెండవది మృగం వచ్చిన తరువాత (వారు ఊహించిన ఏడేండ్ల శ్రమల కాలంతో యిది చేర్చబడుతుంది). (1) $3^1/_2$ సంవత్సరాల రిఫరెన్సులన్నీ అలంకారమని (2) అన్ని అదే ఉద్దేశాన్ని కొనిపోతాయని (అవన్ని "అదే కాలాన్ని సూచిస్తాయని" నొక్కి చెప్పుతుంటారు). [40]"యూదులు 360 దినాల సంవత్సరపు క్యాలండరు. (సోలార్ క్యాలండర్ లైనులోనికి తెచ్చుటకు – పిరియాడికల్‌గా 2వ Adharను కలుపుతాడు)" (McGuiggan, 156).

[41]ఈ ముఖ వైఖరి తొలిగా దానియేలు గ్రంథంలో వాడబడింది (7:25; 12:7 చూడు). [42]McGuiggan, 156. [43]అంగీకారపు ప్రమాణాలను కొన్నింటిని అది నెరవేర్చాలి. [44]సాధారణంగా, క్రొత్త నిబంధనలో, ఒక వ్యక్తి సంఘంలోనైనా ఉండాలి లోకంలోనైనా ఉండాలి అని నొక్కి చెప్పబడింది (ఉదాహరణకు, కొలస్సయులకు 1:13 చూడు). [45]Kiddle, 189. [46]Hendriksen, 154. [47]ఎక్కువ క్లుప్తీకరించిన ఈ పరిస్థితి దానికి న్యాయం చేసినట్లు లేదు. దీనిపై యింకను ముందుకు చదవడానికి Homer Hailey, *Revelation: An Introduction and Commentary* (Grand Rapids, Mich.: Baker Book House, 1979), 251; Morris, 146-47; Caird, 132 చూడు. [48]నేను దీన్ని క్లుప్తంగా వివరించినప్పుడు, అర్థం కాలేదనే చూపులే నా మీద పడ్డాయి. నీవు దీన్ని క్లాసులో ఉపయోగిస్తే, నేను ఈ సిఫారసులు చేస్తున్నా: (1) దీనిని వివరించుటకు ఎక్కువ సమయాన్ని తీసికో, లేదా (2) యింకా యితర అవకాశాలున్నాయని చెప్పు – వివరించకుండ దాటిపో. ఇది కీలకమైన పాయింటు కాదు. [49]ఒక విషయంలో బలము, మరియు బలహీనత ఏమంటే, "పరిశుద్ధ పట్టణం" సంఘానికి మాదిరియై ఉంది. దీన్ని బలంగా భావించవచ్చు. భౌతికమైన యెరూషలేము దేవుని ఏర్పాట్లలోను ఉద్దేశాలలోను ఏ మాత్రమును భాగమైనది కాదు గాని "పైనుండు యెరూషలేము" మాత్రమే (గలతీయులకు 4:26; హెబ్రీయులకు 12:22 చూడు). మరొకవైపు, 8వ వచనంలోని "మహా పట్టణము" అదే పట్టణాన్ని సూచిస్తే యిది నిశ్చయమైన బలహీనతయై ఉంటుంది. 8వ వచనంలోని "మహా పట్టణం" – బబులోను/రోమును నిశ్చయంగా సూచించునదే గాని – సంఘాన్ని మాత్రం కాదు. ("చనిపోవడానికి నీవు యిష్టపడుతున్నావా?" అనే పాఠంలో 8వ వచనంపైనున్న వ్యాఖ్యానాన్ని చూడు.) [50]దేవాలయమును కొలుచుట అనే (11:1, 20) చార్టును ఈ పాఠాన్ని ఉపదేశించడంలో వాడవచ్చు.



[51]Hailey, 252. [52]Eldred Echols, *Haven't You Heard? There's a WAR Going On!: Unlocking the Code to Revelation* (Fort Worth, Tex.: Sweet Publishing, 1995), 182. [53]Ibid., 181. [54]David Roper, *Voices Crying in the Wilderness* (Salisbury [Adelaide], South Australia: Restoration Publications, 1979). [55]Quoted in Paul Lee Tan, *Encyclopedia of 7,700 Illustrations* (Rockville, Md.: Assurance Publishers, 1979), 442. [56]ఈ పాఠం ప్రసంగిస్తున్నప్పుడు యేసుక్రీస్తులోనికి బాప్తిస్మం పొందారో లేదో పరీక్షించుకోమని ప్రోత్సహించు (మార్కు 16:16), అలా అయితే, ప్రభువునకు నమ్మకంగా ఉన్నారా లేదా (ప్రకటన 2:10) పరీక్షించుకోమను. వారి పరీక్షలో ఆత్మీక అవసరం ఉంటే, దాని విషయమై వెంటనే అక్కర కలిగియుండునట్టు పురికొల్పు.

## రివ్యూ మరియు చర్చ కొరకైన ప్రశ్నలు

1. ఆరు ఏడు బూరల మధ్యనున్న విరామ సమయపు ఉద్దేశాన్ని రివ్యూ చేయుము.
2. ఈ పాఠం ప్రకారం, 11వ అధ్యాయం ఎందుకు ఎక్కువ కష్టంగా కన్పిస్తుంది?
3. హేరోదు దేవాలయంలోని వివిధ భాగాలను చర్చించి, అన్యజనుల ఆవరణమునకు ప్రత్యేకమైన శ్రద్ధనిమ్ము.
4. 11:1, 2 దేవాలయమను భౌతిక కట్టడమును సూచిస్తుందా?
5. "దేవాలయము" దేనికి సూచనగా ఉంది?
6. ఈ భాగంలో, "కొల చూచుట" యొక్క ప్రాధాన్యత ఏమి? దాన్ని కాపాడుటకు కొలవబడినవాటి ఉదాహరణలను నీవు యివ్వగలవా?
7. "నలువది రెండు నెలలు" యొక్క భావమేమి? అలంకారపు అంకెయైయున్న "$3^1/_2$తో" ఈ సంఖ్యకు గల సంబంధమేమి? ప్రకటనలో "$3^1/_2$" యొక్క ప్రాముఖ్యత ఏమి? ప్రకటనలో "$3^1/_2$" వ్యక్తపరచబడిన యితర విధానాలేవి?

8. “ఆవరణము,” “పరిశుద్ధ పట్టణము” అనేవాటికి వీలైన యితర పేర్లేమి? 11:1, 2లోని ప్రాథమిక సందేశాన్ని అర్థం చేసుకొనడానికి గాను యివి వేటికి సూచనగా ఉన్నవో మనం ఖచ్చితంగా తెలుసుకొనవలసియుందా?
9. దేవుని కొలపరిమాణానికి ప్రమాణమేమి?
10. కొలతవేయుమని యోహాను చెప్పబడిన మూడు విషయాలేవి.
11. స్వపరీక్ష యొక్క ప్రాముఖ్యతను చర్చించు.

# దేవాలయమును కొలుచుట (11:1, 2)

| దర్శనము | భావము | వర్తింపు |
|---|---|---|
| **యోహాను ...**  | **దేవుని దాసుడు**<br>(ప్రకటన 1:1, 2) | **మనమందరము ...**<br>(రోమా 14:12) |
|  కొల కర్ర **యివ్వబడింది ...** ప్రభువు తన ప్రజలను కాపాడతారు (కీర్తనలు 121:7; 2 థెస్స. 3:3; 1 పేతురు 1:5). | **దేవుని వాక్యము**<br>(యోహాను 12:48;<br>2 పేతురు 1:3) | **పరీక్షించుకోవాలి ...**<br>(విలాపవాక్యములు 3:40;<br>1 కొరింథీ. 11:28;<br>2 కొరింథీ. 13:5) |
|  | దేవుని ప్రజలు<br>**(సంఘము)**<br>(1 కొరింథీ. 3:16;<br>2 కొరింథీ. 6:16;<br>ఎఫెసీ. 2:21; 1 పేతురు 2:5) | **మన (సంగతి)**<br>(కీర్తనలు 26:2;<br>యిర్మీయా 12:3;<br>1 కొరింథీ. 4:4;<br>1 థెస్స. 2:4) |

**మనము సరితూగుతామా?**



దేవాలయమును కొలుచుట (11:1, 2)